అమలు చేసేందుకు ప్రత్యేక వ్యవస్థ అంటూ ఏమీ లేదని, ఇలాంటిది ఒక్క ఏపీ విషయంలోనే జరిగిందని ఆయన వ్యాఖ్యానిం చారు. ఆనాడు పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలన్న సమయంలో తాను కూడా రాజ్యసభ సభ్యుడిగా ఉన్నానని, ఈ నిర్ణయాన్ని ఉభయ సభల్లోని సభ్యులు ముక్తకంఠంతో సమర్థించి, కరతాళ ధ్వనులతో ఏకగ్రీవ ఆమోదాన్ని తెలిపారని సింగ్ మరోసారి ప్రస్తావించారు. ఈనేపథ్యంలో రాష్ట్ర ఆర్థికలోటును భర్తీ చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హామీ ఇచ్చారు.

15వ ఆర్థికసంఘం ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు రాష్ట్రంలో పర్యటిస్తున్నది. అందులో భాగంగా కమిషన్ చైర్మన్, సభ్యులు గురువారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో, సాయంత్రం రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం చైర్మన్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యటిస్తూ పరిస్థితులను అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం కొన్ని పంచాయితీలను, ఆరోగ్య కేంద్రాలను సందర్శించినట్లు చెప్పారు. ఉదయం ముఖ్యమంత్రిని కలిసి రాష్ట్రంలోని పరిస్థితులను పూర్తిగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పరిస్థితులను, సమస్యల తీవ్రతను సీఎం వివరించారని చెప్పారు. విభజన నేపథ్యం, ఆర్థికలోటు, ప్రస్తుత పరిస్థితులు, విభజన చట్టంలోని హామీలు, ప్రత్యేక హోదా, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం తదితర విషయాలను ఆయన వివరించినట్లు పేర్కొన్నారు. ఈ అంశాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి తగిన ఆర్థిక సహాయం చేయవల్సిందిగా కోరారన్నారు. ఆర్థిక సంఘాల నివేదికలకు 1971 జనాభా లెక్కలే ప్రాతిపదిక కావాలని ఆయన కోరినట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలపై నేరుగా ప్రభావం పడుతుందని సీఎం పేర్కొన్నట్లు చెప్పారు. విభజన నేపథ్యంలో రాష్ట్రం ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని సింగ్ పేర్కొన్నారు. నూతన రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్రంలో ఆర్థికవృద్ధి రేటు పెరుగుదల, నీటి వనరులకు ప్రాధాన్యత ఇవ్వడం, నదుల అనుసంధానం, పోలవరం ప్రాజెక్ట్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం పనితీరుని, చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ప్రశంసించారు. వ్యవసాయ ఉత్పత్తులలో రాష్ట్రం నుంచి పురోగతి సాధిస్తున్నట్లు తెలిపారు. టెక్నాలజీ, నాలెడ్జ్ ఎకానమీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి విషయాలలో రాష్ట్రం ప్రత్యేక గుర్తింపును సాధించినట్లు చెప్పారు. ఈ అంశాలలో చంద్రబాబు నాయకత్వాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సీఎం డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని అవకాశం ఉన్నంత వరకు రాష్ట్రానికి న్యాయం చేస్తామని చెప్పారు. ఏపీకి తగిన విధంగా సహాయం చేయడానికి కమిషన్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి, విశ్లేషించడమేనని కమిషన్ పని అని సింగ్ తెలిపారు. ప్రత్యేక హోదాకు కమిషన్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. అది జాతీయ అభివృద్ధి మండలి పరిధిలోనిదన్నారు. తాము 29 రాష్ట్రాలలో పర్యటించి ఆర్థిక పరిస్థితులను పరిశీలిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు 12 రాష్ట్రాలలో పర్యటించామని, మిగిలిన రాష్ట్రాల పర్యటనలు కూడా ఈ ఏడాది చివరికి పూర్తి చేస్తామన్నారు. జనాభా లెక్కల విషయంలో రాష్ట్రపతి నోటిఫికేషన్‌కు అనుగుణంగా, దానికి కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. రాష్ట్ర విభజన సమయంలో తాను రాజ్యసభలో ఏపీకి మద్దతుగా మాట్లాడానన్నారు.

అయితే ఇక్కడ కమిషన్ పరిధికి లోబడి మాత్రమే పనిచేయాల్సి ఉంటుందన్నారు. తమ పరిధిలో వున్న అంశాలనే పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన ఏ పరిస్థితుల్లో జరిగింది. ఎటువంటి సమస్యలను రాష్ట్ర ఎదుర్కొంటోంది. తదితర అంశాలన్నింటిని గమనంలో ఉంచుకొని సానుకూల దృక్పథంతోనే 15వ ఆర్థికసంఘం వ్యవహరిస్తుందని సింగ్ చెప్పారు. రాజకీయ పార్టీలతో చర్చలు కూడా సానుకూల వాతావరణంలో జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో 15వ ఆర్థికసంఘం సభ్యులు డాక్టర్ అశోక్ లహిరి, డాక్టర్ అనూప్ సింగ్, శక్తి కాంత్‌దాస్, ప్రొఫెసర్ రమేష్ చంద్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎం రవిచంద్ర, కార్యదర్శి పియూష్ కుమార్, ప్రత్యేక కార్యదర్శి కెవివి సత్యనారాయణ పాల్గొన్నారు.

There is no system in place for implementing division of the State!

**Press Information Bureau**
**Govt. of India, Vijayawada**

| | |
|---|---|
| Name of the News Paper | Andhra Prabha |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission's visit to Andhra Pradesh on 11-Oct-18 |

# వివిధ పార్టీల భిన్నాభిప్రాయాలు



• సమావేశంలో మాట్లాడుతున్న 15వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఎన్‌కె సింగ్

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్ర పర్యటనకు వచ్చిన 15 ఆర్థికసంఘం అధ్యక్షుడు ఎన్‌కెసింగ్‌ను సచివాలయంలో గురువారం సాయంత్రం వివిధ రాజకీయ పక్షాల నాయకులు కలిసి భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఏపీ అవసరాలు నిధుల కేటాయింపుపై సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో రాష్ట్రంలోని వివిధ పార్టీల నాయకుల నుంచి సలహాలు, సూచనలను 15వ ఆర్థికసంఘం స్వీకరించింది. టీడీపీ, వైకాపా, బీజేపీ, సీపీఐ, సీపీఎం నాయకుల చైర్మన్‌తో సమావేశమై తమ అభిప్రాయాలన వెల్లడించారు. ప్రధానంగా రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వం మూడు పంటలు పండే వేలాది ఎకరాల భూమిని సేకరించడం పట్ల బీజేపీ, సీపీఎం, వైకాపాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. అయితే విభజన కారణంగా ఏపీ ఆదాయం తగ్గుముఖం పట్టిందని రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ఆర్థిక సంఘం అధ్యక్షుడు అన్ని రాజకీయ పక్షాల నాయకులు ముక్తకంఠంతో కోరారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్రప్రభుత్వం ఇష్టారాజ్యంగా వినియోగిస్తుందని దీని వలన అనవసర ఖర్చులు పెరుగుతున్నాయని బీజేపీ అధికార ప్రతినిధి సుదీష్‌రాంబట్ల ఆరోపించారు.

రాష్ట్ర విభజనతో ఏపీ తీవ్రంగా నష్టపోయిందని సీపీఐ నాయకులు పిజె చంద్రశేఖర్ రావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి మధు, వైకాపా శాసనమండలి పక్షనేత ఉమ్మా రెడ్డి వెంకటేశ్వర్లు ఆర్థికసంఘం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా ప్రధానమంత్రి చేసిన హామీలను నేరవేర్చాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా యివ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించాలని, రాజధాని నిర్మాణానికి నిధులు యివ్వాలని, విశాఖలో రైల్వేజోన్, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వైకాపా, సీపీఐ, సీపీఎం నాయకులు కోరారు. ఈ సందర్భంగా 15వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్‌కె సింగ్ స్పందిస్తూ ఏపీ ఎంత ఇబ్బందుల్లో ఉందో మీ మాటల్లోనే తెలుస్తుందని హోదా అంశం తమ పరిధిలో లేదని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో 15వ ఆర్థికసంఘం సభ్యులు శక్తికాంత్‌దాస్, అనూప్‌సింగ్, అశోక్ లహరి, రమేష్‌చంద్ తో పాటు ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, ప్రత్యేక కార్యదర్శి కెవివి సత్యనారాయణ పాల్గొన్నారు. సమావేశంలో టీడీపీ ఎంపి కేశినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య, వైకాపా నేత డీఎస్ కృష్ణరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావుతో పాటు సీపీఎం కార్యదర్శి వర్గసభ్యులు వై వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## సానుకూల స్పందన

• ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు



**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్ర పర్యటనకు వచ్చిన 15వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఎన్‌కె సింగ్‌కు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వివరించారని ఏపీలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా నిధుల కేటాయింపులో ప్రత్యేక దృష్టిసారించాలని కోరారని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు మీడియాకు వివరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సమస్యల పట్ల ఆర్థిక సంఘం అధ్యక్షుడు సానుకూలంగా స్పందించారన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులతో పాటు పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 4 లక్షల 79వేల కోట్లు నిధులకు ప్రతిపాదనలు పంపామన్నారు. 12,13వ ఆర్థిక సంఘం నయారాయపూర్‌కు నిధులు కేటాయించారని అదే విధంగా రాజధాని నిర్మాణానికి కూడా ప్రత్యేక నిధులు కేటాయించే విధంగా సిపార్సు చేయాల్సిందిగా కోరామన్నారు.



రాజకీయ ప్రయోజనాలను ఆశించి

## తెదేపా నిధుల దుర్వినియోగం

• ఆర్థిక సంఘానికి కన్నా లేఖ

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను ఆశించి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ 15వ ఆర్థిక సంఘం బృందానికి తెలిపారు. ఈమేరకు రాష్ట్రానికి వచ్చిన 15వ ఆర్థిక సంఘ ప్రతినిధులను కన్నా బృందం గురువారం లేఖను అందజేసింది. రాష్ట్రానికి ఆర్థిక క్రమశిణ నేర్పాలని బీజేపీ తన లేఖలో పేర్కొనడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించక పోవడం వల్ల ఆర్థిక సంఘం నిబంధనల ప్రకారం కేంద్రం నుండి స్థానిక సంస్థలకు రావల్సిన నిధులను కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో స్థానికసంస్థలను బలోపేతం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికలను సత్వరమే నిర్వహించాలని కోరారు. ఈలేఖపై బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధి, స్ట్రాటజీ కమిటీ అధ్యక్షుడు సుధీర్ రామ్‌బొట్ల, బీజేపీ నేత డీఏఆర్ సుబ్రమణ్యం సంతకాలు చేశారు.

Political parties express different opionions before the 15th Finance Commission
Seeking political gains TDP has misused the funds provided: AP BJP President writes to Finance Commission

| **Press Information Bureau**<br>**Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | Andhra Prabha |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission’s visit to Andhra Pradesh on 11-Oct-18 |

# కేంద్రం ద్వంద్వ నీతి తెలిసిపోయింది

**● ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్.కే.సింగ్ వ్యాఖ్యలే నిదర్శనం ● ఇచ్చిన హామీని కచ్చితంగా అమలు చేసి తీరాలి ● వివక్షను ఎండగట్టిన సీఎం చంద్రబాబునాయుడు**

**అమరావతి, ఆంధ్రప్రభ:** గత ఆర్థికసంఘం చేసిన సిఫార్సులను సాకుగా చూపి కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఆంధ్రప్రదేశ్‌కు 'ప్రత్యేక హోదా' కల్పించడంలో భిన్నవ్యాఖ్యలు చేశారని 15వ ఆర్థికసంఘం చైర్మన్ ఎన్.కె.సింగ్ కుండబద్దలుకొట్టి ప్రకటించడంతో రాష్ట్రంపై కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి ఉన్న సవతి తల్లిప్రేమ తేటతెల్లమయ్యింది. గురువారం వెలగపూడిలోని అమరావతి సచివాలయంలో ఎన్.కే.సింగ్ నేతృత్వంలోని ఆర్థిక సంఘానికి చెందిన ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యింది. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయపక్షాలను కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్.కే.సింగ్ మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేకహోదా కల్పించడం ఆర్థికసంఘం పరిధిలోని అంశం కాదని తేల్చి చెప్పారు. అయితే ఈ హోదా కల్పన విషయంలో ఎలాంటి హక్కు లేకపోయినా 14వ ఆర్థికసంఘం ఒకింత ఉప్పు అందించడంతో కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ దీనిపై వివిధ రకాలైన ప్రకటనలు గుప్పించారని సింగ్ బహిరంగ పర్చడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రధాని నరేంద్రమోడీతో పాటు కేంద్రం కూడా చట్టం, విభజన హామీల ప్రకారం రాష్ట్రానికి కల్పించాల్సిన సదుపాయాలను తొక్కిపెట్టిందని సీఎం చంద్రబాబుతోపాటు ఇతర రాజకీయపార్టీలు కూడా తీవ్రంగా విమర్శించాయి. అంతకు ముందు చంద్రబాబు రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి ప్రకటించిన హామీలు, విభజన చట్టంలో పొందుపర్చిన హామీల అమలు విషయంతో ఆర్థికసంఘం ఎలాంటి తాత్సారం చేయవద్దని ఆయన కరాకండిగా చెప్పారు. హామీలు నెరవేర్చాల్సిందే- నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిందే.. అని నిస్పష్టంగా పేర్కొన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇచ్చి న్యాయం చేస్తామని ఆనాడు పార్లమెంట్ సాక్షిగా మాట ఇచ్చి ఆ వెంటనే 14వ ఆర్థికసంఘం వంకతో తప్పించుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు దుయ్యబట్టారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు సమయానుకూలంగా మాట మారుస్తూ పోతే దేశం ఏమైపోతుందంటూ సీఎం ఆవేదన స్వరం వినిపించారు. దేశ రాజధానిలో తమగోడును పట్టించుకునేవారే లేరని దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం కనుక ఒక్కొక్క రాష్ట్రాన్ని ఒక్కొక్క దృష్టితో చూసే ధోరణిని మున్ముందు కూడా కొనసాగించిన



పక్షంలో అది విపరీత పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉందని చంద్రబాబు హెచ్చరించారు. విశాఖలో రైల్వేజోన్, కడపలో ఉక్కు కర్మాగార నిర్మాణంతో సహా విభజన చట్టంలో పొందుపరచిన మొత్తం 18 హామీలను ఇంకా కేంద్ర ప్రభుత్వం నెర వేర్చలేదని ఆర్థిక సంఘానికి మొహమాటం లేకుండా విశదీకరించారు.

అయినప్పటికీ ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తూ.. ప్రతీ ఏడాదీ రెండంకెల వృద్ధిని సాధించడం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకుంటున్నామని నివేదించా రు. ఇంత అభివృద్ధిని సాధిస్తున్నా పొరుగు రాష్ట్రాలతో ఆర్థికంగా వ్యత్యా సాన్ని అధిగమించలేకపోతున్నామని ఆ దుస్థితికి మోడీ ప్రభుత్వ మే కారణమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాజధాని అమరావతిలో ప్రభుత్వ కార్యాలయాలు, సామాజిక మౌలిక సదుపాయాలు, ఇతర ముఖ్య వసతుల ఏర్పాటుకు రూ. 1,09,023 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేశారని అందులో ప్రధాన ప్రాంత అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 39,937 కోట్లు అవసరం కాగా, కేంద్ర ప్రభుత్వం అందులో రూ.2500 కోట్లు ఇస్తామని చెప్పిందన్నారు. అయితే 2014-16 సంవత్సరాల మధ్య కేవలం రూ.1500 కోట్లు మాత్రమే అందించిందని, పైగా నీతి ఆయోగ్ సూచించినప్పటికీ రూ.1000 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయలేదని ముఖ్యమంత్రి నిర్వేధంగా తెలిపారు. అయితే రాజధాని మౌలిక అవసరాలకు కొత్తగా ఏర్పడిన 15వ ఆర్థికసం ఘం రూ. 37,437 కోట్లు కేటాయిస్తుందన్న ఆశాభావాన్ని ముఖ్య మంత్రి వెలిబుచ్చారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో వెనుబడిన ఏడు జిల్లాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితులు ఆయా ప్రాం తాల్లో ఆర్థికంగా కుంగదీస్తున్నాయని, రాష్ట్ర విభజన ప్రభావం ఆయా ప్రాంతాలపై తీవ్రంగా ఉంటోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బుంధేల్‌ఖండ్ తరహా ఆర్థిక సహాయం కింద ఆయా జిల్లాలకు రూ. 24,350 కోట్లు కేటాయించి ఉండగా, రూ. 2100 కోట్లు మాత్రమే ఇస్తామని ప్రకటించి, అందులో కేవలం రూ.1050 కోట్లు మాత్రమే ఇచ్చి మోడీ ప్రభుత్వం చేతులు దులుపుకుందని ముఖ్యమంత్రి ఆర్థిక సంఘం దృష్టికి తెచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో దీనిలో భాగంగా రూ. 350 కోట్లు ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి తీసుకున్నారన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం షష్ణ ఆర్థికశాఖ ఉన్నతాధికారి పియూష్‌కుమార్ ఈ సమావేశంలో 15వ ఆర్థిక సంఘానికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్ర విభజన దరిమిలా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆర్థికసంఘం సభ్యులకు సోదాహరంగా వివరించారు. 15వ ఆర్థికసంఘం సిఫార్సులు రాష్ట్ర సమస్యలకు పరిష్కారం చూపిస్తాయన్న ఆశాభావాన్ని యనమల వ్యక్తం చేశారు.

**ఓడరేవుల అభివృద్ధికి 10 వేల కోట్లివ్వండి**

కాగా, ఆంధ్రప్రదేశ్‌లో రేవులు, విమానాశ్రయాలు, రహదారుల అనుసంధానం కోసం కనీసం రూ. 10 వేల కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థికసంఘం ప్రతినిధులను కోరారు. కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌కు వయబులిటీ గ్యాప్ ఫండింగ్ అడుగుతున్నారని, తీవ్ర ఆర్థికలోటులో ఉన్న తమ రాష్ట్రం ఏవిధంగా భరించగలదని ఆయన ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌లో మెట్రోలకు భారీ నిధులు కేటాయించిన కేంద్రప్రభుత్వం విశాఖ, విజయవాడ మెట్రోలకు మాత్రం మొండిచెయ్యి చూపించిందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

Centre’s double standards are open now
The statement of the Chairman of 15th Finance Commission itself reveals: AP CM
Assurances should be implemented

| **Press Information Bureau**<br>**Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | Andhra Bhoomi |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission’s visit to Andhra Pradesh on 11-Oct-18 |

# ‘హోదా’ మా పరిధిలో లేదు

## 14వ ఆర్థిక సంఘం అడ్డుకోవటం అవాస్తవం • 15వ ఆర్థిక సంఘం చైర్మన్ స్పష్టీకరణ



విలేఖరులతో మాట్లాడుతున్న 15వ ఆర్థికసంఘం చైర్మన్ ఎన్‌కే సింగ్

ఆంధ్రభూమి బ్యూరో

విజయవాడ, అక్టోబర్ 11: రాష్ట్రాలకు ప్రత్యేక హోదా అంశం తమ పరిధిలోనిది కాదని 15వ ఆర్థిక సంఘం చైర్మన్ నంద్ కిషోర్ సింగ్ స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్థిక సంఘం సభ్యులు సమావేశమయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో చైర్మన్ సింగ్ మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదాను 14వ ఆర్థిక సంఘం అడ్డుకుందని చెప్పడం అవాస్తమని వ్యాఖ్యానించారు. అది రాజకీయంగా తీసుకోవాల్సిన నిర్ణయమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పర్యటిస్తూ పరిస్థితులను అధ్యయనం చేస్తున్నామన్నారు. బుధవారం కొన్ని పంచాయతీలను, ఆరోగ్య కేంద్రాలను సందర్శించామన్నారు. ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితులను పూర్తిగా చర్చించామన్నారు. రాష్ట్రంలోని సమస్యలను, సమస్యల తీవ్రతను ముఖ్యమంత్రి వివరించారన్నారు. విభజన నేపథ్యం, ఆర్థిక లోటు, ప్రస్తుత పరిస్థితులు, విభజన చట్టంలోని హామీలు, పోలవరం ప్రాజక్టు, అమరావతి నిర్మాణం తదితర విషయాలను వివరించారన్నారు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేయాలని కోరారన్నారు. ఆర్థిక సంఘాల నివేదికలకు 1971 జనాభా ప్రాతిపదిక కావాలని తెలిపారన్నారు. విభజన నేపథ్యంలో ఏపీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం, వృద్ధి రేటు, నీటి వనరులకు ప్రాధాన్యత, నదుల అనుసంధానం,

- మిగతా 6వ పేజీలో

Special Status is not within our limits
It’s not true that 14th FC has blocked the Special Status: NK Singh

| **Press Information Bureau**<br>**Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | AndhraBhoomi |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission's visit to Andhra Pradesh on 11-Oct-18 |



15వ ఆర్థికసంఘం సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## రాజకీయ బాధితులం

- ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.. నిధులు ఇచ్చి ఆదుకోవాలి
- అమరావతి సౌకర్యాలకు రూ.1.09 లక్షల కోట్లు కావాలి
- 15వ ఆర్థిక సంఘానికి సీఎం నివేదిక

6

రాజకీయ బాధిత రాష్ట్రంగా మారిన ఆంధ్రప్రదేశ్‌కు తగిన ఆర్థిక చేయూత అందించాలని 15వ ఆర్థిక సంఘానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. అశాస్త్రీయంగా జరిగిన విభజన ప్రభావంతో అన్ని విధాలుగా నష్టపోయిన రాష్ట్రాన్ని గట్టెక్కించాలని కోరారు. పొరుగు రాష్ట్రాల స్థాయికి చేరుకునేందుకు తగిన నిధులు ఇచ్చి ఆదుకునేలా సిఫారసులు చేయాలని కోరారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చి న్యాయం చేస్తామని నాడు పార్లమెంట్ సాక్షిగా మాట ఇచ్చి, తరువాత 14వ ఆర్థిక సంఘం వంకతో తప్పించుకున్నారని అన్నారు. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నవారు ఇలా మాటలు మారిస్తే, దేశం ఏమైపోవాలని ఆవేదనా స్వరంతో ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

We are politcally aggrieved
Assurance given on the floor of the House should be implemented
New Capital Amaravathi needs Rs.1.09 lakh crores
AP CM in his report to 15th Finance Commission

PIB-V

| **Press Information Bureau<br>Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | AndhraBhoomi |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission's visit to Andhra Pradesh on 11-Oct-18 |

1వ పేజీ తరువాయి

# 'హోదా' మా పరిధిలో లేదు

పోలవరం ప్రాజెక్టు వంటి అంశాలను ప్రస్తావించి, ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ప్రశంసించారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో రాష్ట్రం పురోగతి సాధిస్తున్నట్లు తెలిపారు. ఐటీలో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. ముఖ్యమంత్రి డిమాండ్లను పరిగణలోకి తీసుకుని అవకాశం ఉన్నంత మేరకు ఏపీకి న్యాయం చేస్తామని చెప్పారు. ఏపీకి తగిన విధంగా సహాయం చేసేందుకు కమిషన్ సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసి విశ్లేషించడమే కమిషన్ పని అని వివరించారు. ప్రత్యేక హోదాకు, కమిషన్‌కు సంబంధం లేదన్నారు. అది జాతీయ అభివృద్ధి మండలి పరిధిలోనిదన్నారు. తాము 29 రాష్ట్రాల్లో పర్యటించి పరిస్థితులను అధ్యయనం చేస్తామన్నారు. ఇప్పటి వరకూ 12 రాష్ట్రాల్లో పర్యటించామని, మిగిలిన రాష్ట్రాల్లో కూడా పర్యటనలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. జనాభా లెక్కల విషయంలో రాష్ట్రపతి నోటిఫికేషన్‌కు అనుగుణంగా దానికి కట్టుబడి పని చేస్తామన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తాను రాజ్యసభలో ఏపీకి మద్దతుగా మాట్లాడానని గుర్తు చేశారు. అయినప్పటికీ, కమిషన్ పరిధిలో మాత్రమే పని చేయాల్సి ఉంటుందన్నారు. తమ పరిధిలో ఉన్న అంశాలనే పరిగణలోకి తీసుకుంటామన్నారు. రాష్ట్ర విభజన ఏ పరిస్థితుల్లో జరిగింది? ఎటువంటి సమస్యలను ఎదుర్కొంటోంది? తదితర అంశాలను గమనంలోకి తీసుకుని సానుకూల దృక్పథంతో ఆర్థిక సంఘం వ్యవహరిస్తుందన్నారు. రాజకీయ పార్టీలతో కూడా చర్చలు సానుకూలంగా జరిగాయన్నారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు అశోక్ లాహిరి, అనూప్ సింగ్, రమేష్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

**Comment:** Comments

| **Press Information Bureau**<br>**Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | Vaartha |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission's visit to Andhra Pradesh on 11-Oct-18 |

# నిధులిచ్చి ఆదుకోవాలి

## 15వ ఆర్థిక సంఘానికి సిఎం చంద్రబాబు నివేదిక

**అమరావతి, అక్టోబర్ 8, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి:** 21వ శతాబ్దపు రాజకీయ బాధిత రాష్ట్రంగా మారిన ఆంధ్రప్రదేశ్‌కు తగిన ఆర్థిక చేయూతను అందించడంలో 15వ ఆర్థిక సంఘం ఉదారంగా వ్యవహరించి, అశాస్త్రీయ విభజన ప్రభావంతో అన్ని విధాలుగా నష్టపోయిన రాష్ట్రాన్ని గట్టెక్కించాలని సిఎం ఎన్ చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. పునర్విభజన చట్టంలో, పార్లమెంట్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడంలో కేంద్రం తప్పించుకోలేదని, పొరుగు రాష్ట్రాల స్థాయికి చేరుకునేందుకు తగిన నిధులిచ్చి ఆదుకునేలా సిఫార్సు చేయాలన్నారు. నందకిషోర్ సింగ్ అధ్యక్షుడిగా వున్న 15వ ఆర్థిక సంఘం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడుతో సమావేశమైంది. రాష్ట్ర మంత్రిమండలిలోని ముఖ్యులు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. విభజిత రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి న్యాయం చేస్తామని ఆనాడు పార్లమెంట్ సాక్షిగా మాటిచ్చి తరువాత 14వ ఆర్థిక సంఘం వంకతో తప్పించుకున్నారని, బాధ్యతాయుత స్థానాల్లో వుండే వారే ఇలా సమయానుకూలంగా మాటలు మారుస్తూ పోతే దేశం ఏమైపోవాలని ముఖ్యమంత్రి ఆవేదనాస్వరంతో ప్రశ్నించారు. ఢిల్లీలో తమగోడును వినిపించుకునే వారే లేరని దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే అసంతృప్తితో వున్నాయని ఒక్కోరాష్ట్రాన్ని ఒక్కో దృష్టితో చూసే దోరణి ఇలాగే కొనసాగితే అది వివరీత పోకడలకు దారితీస్తుందని హెచ్చరించారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ కొత్తరాష్ట్రం. 14వ ఆర్థిక సంఘం తిరుపతి వస్తే సమస్యలపై ఇలాగే వినతులిచ్చాం. ఇప్పుడు 15వ ఆర్థిక సంఘంలో సభ్యులు చాలామంది నాకు తెలిసినవారే. మీకు తెలుసు నేను తొమ్మిదేళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేశాను. ప్రతిపక్ష నాయకుడిగా వున్నా. ఆర్థిక సంస్కరణలకు ఆనాడు గట్టి మద్దతుదారుగా వున్నాను., ఏపిలో రెండవ దశ సంస్కరణలు అమలు చేసింది నేనే అనా న్నరు. ఫైళ్ళు పట్టుకుని కాలినడకతో న్యూయార్క్‌లో తిరిగి మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తెచ్చాను. ఇప్పుడూ అంతే. వర్షంలో తడుస్తూ న్యూయార్ క్‌లో నడుస్తు ఐటి కంపెనీలను ఏపికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు. రాజకీయం ఏవిధంగా సామాన్య జనాన్ని దెబ్బతీస్తుందో ఉదాహరణే ఆంధ్రప్రదేశ్. 130 ఏళ్ళ చరిత్ర వున్న కాంగ్రెస్‌పార్టీ ఆనాడు ఒక తప్పిదం వల్ల 2% ఓట్లకు పడిపోయింది. ప్రజల్లో నెలకొన్న భావోద్వేగాలే దీనికి కారణం. పంజాబ్, అస్సాం తదితర రాష్ట్రాల్లో వున్న ప్రజల బావోద్వేగాలు మీకు తెలిసినవే. ఏపిలో ప్రజల భావోద్వేగాలను అభివృద్ధి వైపు మళ్ళించాను. వరుస తుఫాన్లు, కరువులతో సతమతమవుతున్న రాష్ట్రం ఏపి అని ఆర్థిక సంఘానికి చెప్పారు. 52% జనాభా వున్న రాష్ట్రానికి 46% ఆదాయం ఉండేలా విభజించారన్నారు. ఈ వ్యత్యాసాన్ని గత నాలుగేళ్ళుగా అధిగమించడానికి ఎంత కృషి చేస్తున్నా సాధ్యంకాలేదన్నారు. ప్రత్యేక హోదా హామీ ఇచ్చినప్పుడు కొత్త ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్‌కె సింగ్ సభలో సభ్యునిగా వున్నారనా న్నరు. ప్రత్యేక హోదా ఇప్పుడు ప్రజల సెంటిమెంట్‌గా మారిందన్నారు. ఏడాది ఆర్థిక లోటు భర్తీ, రాజధాని నిర్మానానికి సాయం, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్‌ప్లాంట్, గ్రీన్‌ఫీల్డ్ క్రూడాయిల్ రిఫైనరీ, విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులు , రాజధానికి రోడ్, రైల్ కనెక్టివిటి తదితర చట్టంలోని 18 అంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రతేడాది రెండంకెల వృద్ధి సాధించడం ద్వారా సుస్థిర వృద్ధి లక్ష్యాలను చేరుకుంటున్నామనా న్నరు. ఇంత వృద్ధి సాధించిన పొరుగు



రాష్ట్రాలతో సమానంగా ఆర్థిక వ్యత్యాసం అధిగమించలేకపోతున్నామన్నారు. ఇది మా తపు ్ప, ప్రజల తప్పు కాదు, కేంద్రం చేసిన తప్పిదమన్నారు.

**రాజధానికి రు.37.5వేల కోట్లివ్వండి....**

అమరావతిలో ప్రభుత్వ కార్యాలయాలు, సామాజిక మౌలిక సదుపాయాలు, ఇతర ముఖ్య సదుపాయాల ఏర్పాటుకు రు.1,09,023 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేశారని, అందులో ప్రధాన ప్రాంత అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు రు.39,937 కోట్లు అవసరం కాగా, కేంద్ర ప్రభుత్వం అందులో రు.2,500 కోట్లు ఇస్తామని చెప్పి 2014-16 కాలానికి రు.1500 కోట్లు మాత్రం ఇచ్చిందన్నారురర. రాజధాని మౌలిక అవసరాలకు 15వ ఆర్థిక సంఘం రు.37,437 కోట్లు కేటాయిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

**వెనుకబడిన ప్రాంతాలకు రు.22వేల కోట్లు....**

రాయలసీమ, ఉత్తరాంధ్రలో వెనుకబడిన 7 జిల్లాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితులు ఆయా ప్రాంతాలను ఆర్థికంగా కృంగదీస్తున్నాయన్నారు. రాష్ట్ర విభజన ప్రభావం ఆ ప్రాంతాలపై తీవ్రంగా వుంటుందని సిఎం వారికి వివరించారు. బుందేల్‌ఖండ్ తరహా ఆర్థిక సహాయం కింద తలసరి రు.4,115 చొప్పున వెనుకబడిన జిల్లాలకు రు.24,350 కోట్లు ఇవ్వాల్సి వుండగా కేంద్రం రు.2,100 కోట్లివ్వడానికి అంగీకరించి అందులో రు.1,050 కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రు.350 కోట్లిచ్చినట్లే ఇచ్చి మళ్ళీ వెనక్కు తీసుకుందన్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి ఇలా చేయడం కరెక్ట్ కాదన్నారు. 15వ ఆర్థికసంఘం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రు.22,250 కోట్లు సిఫార్సు చేస్తుందని ఆశిస్తున్నామన్నారు.

**రోడ్ల అనుసంధానంకు రు.10వేల కోట్లు...**

పోర్టులు, ఎయిర్‌పోర్టులకు రహదారుల అనుసంధానానికి 15వ ఆర్థిక సంఘం రు.10వేల కోట్లు కేటాయించాలని కోరుతున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాల్లో పంట నష్టాలకు ఉపశమనం కింద జరిపే కేటాయింపులకు ప్రస్తుతం వున్న నిబంధనలను సవరించాల్సి వుందన్నారు. పంట నష్టాలను అంచనా వేయడంలో వ్యవసాయ పెట్టుబడుల వాస్తవ గణాంకాలను పరిగణనలోకి తీసుకోవాలని 15వ ఆర్థిక సంఘానికి సూచిస్తున్నామన్నారు.

**తలసరి ఆదాయంలో వెనుకబడ్డాం....**

తలసరి ఆదాయంలో దక్షిణాధి రాష్ట్రాలని ్నంటిలో ఏపి వెనుకబడిందన్నారు. విభజన సరిగా జరగని ఫలితమే ఇదన్నారు. పంజాబ్, హర్యానా, కర్నాటక, తమిలనాడు, గుజరాత్ వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాలకంటే ఏపిలో పట్టణ ప్రాంతాలు తక్కువగా వున్నాయని విశాఖ, అమరావతి మినహా ఏపిలో చెప్పుకోదగ్గ అర్బన్ ప్రాంతం లేదన్నారు. అమరావతి పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఇంకా 25 ఏళ్ళు పడుతుందన్నారు.

**ఎంతో కష్టపడుతున్నాం... అభివృద్ధి సాధిస్తున్నాం........**

రాష్ట్ర విభజన సమస్యలను అధిగమించడానికి కొన్ని లక్ష్యాలను ముందుంచుకుని మిషన్‌మోడ్‌తో పనిచేస్తున్నామన్నారు. చాలినంత వర్షపాతం లేకున్నా నదుల అనుసంధానం, జల సంరక్షణ విధానాలతో ఆశించిన వృద్ధిని నమోదు చేస్తున్నామన్నారు. సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తున్నామన్నారు. సుపరిపాలన సాగిస్తున్నామన్నారు. అత్యుత్తమ ప్రభుత్వ విధానాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజల సంతోషాలను కొలమానంగా తీసుకున్నామన్నారు. జాతీయ స్థాయికి మించిన వృద్ధి ఫలితాలను సాధిస్తున్నామన్నారు. జాతీయ స్థాయిని మించి వృద్ధిఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఫీపుల్స్‌ఫస్ట్ అనే విధానాన్ని తీసుకుని టెక్నాలజీ సాయంతో రియల్‌టైం గవర్నెన్స్ సాధించామన్నారు. వీటిని గమనంలోకి తీసుకుని రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. దక్షిణాధిరాష్ట్రాల్లో జలవనరులకు ఇబ్బందిగా వుండడంతో సూక్ష్మసేద్యం ఆవశ్యకత గుర్తించి నాలుగేళ్లక్రితమే అమలు చేశామన్నారు. రెండు నదులు అనుసంధానం చేశాం. ఆ స్ఫూర్తితో 5 నదుల అనుసంధానం చేస్తునా ్నమన్నారు. పది లక్షల పంటకుంటలు తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్‌వన్‌స్థానం సాధిస్తున్నామన్నారు.

**సంక్షేమంతో సమానంగా అభివృద్ధి.....**

పుట్టుక మొదలు జీవితంలోని అన్ని ధశల్లోనూ ప్రజలకు ప్రయోజనం కల్పించేలా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేస్తున్నామని, ఆఖరుకు మనిషి నిష్క్రమణం కూడా హుందాగా సాగాలని మహాప్రస్థానం పేరుతో గౌరవ ప్రదంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆనాడు ఎన్‌టిఆర్‌ను మీరు లెఫ్టా రైటా అని అడిగితే అవన్నీ కాలం చెల్లిన సిద్ధాంతాలు, నాకు సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళని చెపా ్పరన్నారు. ఏపికి విభజనతో సమస్యలొచ్చాయని వాటిని తీర్చాలన్నారు. నాకు మేలు చేయమని కోరటం లేదు, నా రాష్ట్రానికి మేలు చేయమని మాత్రమే అడుగుతున్నానన్నారు.

The State should be rescued economically: AP CM Chandrababu in his report submitted to 15th FC

| **Press Information Bureau<br>Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | Vishalaandhra |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission's visit to Andhra Pradesh on 11-Oct-18 |

## రాజధానికి రూ.37,437కోట్లు

- 15వ ఆర్థిక సంఘానికి చంద్రబాబు విజ్ఞప్తి
- ఆర్థికసంఘం నెపంతో హోదాకు మంగళం
- రాజకీయ వేటుకు బలయ్యాం
- పార్లమెంటు హామీలే అమలు చేయకపోతే ఎలా?
- హస్తిన తీరుపై దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అసంతృప్తి
- కేంద్ర ధోరణి ఇలాగే కొనసాగితే విపరీత పోకడలు ఉత్పన్నం



**విశాలాంధ్ర బ్యూరో- అమరావతి :** రాజకీయ బాధిత రాష్ట్రంగా మారిన ఆంధ్రప్రదేశ్‌కు తగిన ఆర్థిక చేయూతను అందించడంలో 15వ ఆర్థిక సంఘం ఉదారంగా వ్యవహరించాలని, అశాస్త్రీయ విభజన ప్రభావంతో అన్నివిధాలుగా నష్టపోయిన రాష్ట్రాన్ని గట్టెక్కించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తిచేశారు. పునర్విభజన చట్టంలోనూ, పార్లమెంటులోనూ ఇచ్చిన అన్ని హామీల అమలు నుంచి కేంద్రం తప్పించుకోజాలదని, పొరుగు రాష్ట్రాల స్థాయికి చేరుకునేందుకు తగిన నిధులిచ్చి ఆదుకునేలా సిఫారసు చేయాలని కోరారు. నందకిశోర్ సింగ్ అధ్యక్షుడిగా ఉన్న 15వ ఆర్థిక సంఘం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గురువారం సచివాలయంలో చంద్రబాబుతో సమావేశమైంది. రాష్ట్ర మంత్రిమండలిలోని ముఖ్యులు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. విభజిత రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి న్యాయం చేస్తామని ఆనాడు పార్లమెంట్ సాక్షిగా మాటిచ్చి తరువాత 14వ ఆర్థిక సంఘం వంకతో తప్పించుకున్నారని, బాధ్యతాయుత

- మిగతా 2 లో

Rs 37,437 crore for the Capital Amaravathi: AP CM to 15th Finance Commission
Chandrababu says, SCS was evaded under the pretext of 14th Finance Commission
It's a political condemnation by the Centre
Assurances given in the Parliament were not implemented
Centre should take the responsibility for the way it is conducting itself with states

PIB-V

| **Press Information Bureau**<br>**Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | Vishalaandhra |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission’s visit to Andhra Pradesh on 11-Oct-18 |



హోదాతో మాకు

# సంబంధం లేదు

## 15వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్‌కే సింగ్

విశాలాంధ్ర అమరావతి : ప్రత్యేక హోదాకు, ఆర్థిక సంఘానికి సంబంధం లేదని 15వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్‌కే సింగ్ స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలోని 5వ బ్లాక్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ కేంద్రం ప్రత్యేక హోదా అంశంపై చెబుతున్న కారణాలపై తానేమీ మాట్లాడబోనని, అయితే 14వ ఆర్థిక సంఘానికి ప్రత్యేక హోదాకు ఏ విధమైన సంబంధం లేదని తేల్చేశారు. అసలు 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక హెూదా అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిందని అనుకోవటం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదాపై పార్లమెంట్‌లో హామీ

- మిగతా 2 లో

We have nothing to do with SCS : NK Singh, Chairman, 15th Finance Commission

| **Press Information Bureau<br>Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | Vishalaandhra |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission’s visit to Andhra Pradesh on 11-Oct-18 |

# రూ.37,437 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

స్థానాల్లో ఉండే వారే ఇలా సమయానుకూలంగా మాటలు మారుస్తూ పోతే దేశం ఏమైపోవాలని ముఖ్యమంత్రి ఆవేదనాస్వరంతో ప్రశ్నించారు. ఢిల్లీలో తమ గోడు వినిపించుకునే వారే లేరని, దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నాయని, ఒక్కో రాష్ట్రాన్ని ఒక్కో దృష్టితో చూసే ధోరణి ఇలాగే కొనసాగితే..అది విపరీత పోకడలకు దారితీస్తుందని హెచ్చరించారు.

**హోదాకు 14వ ఆర్థికసంఘాన్ని అడ్డుపెట్టారు**

రాజకీయం ఏ విధంగా సామాన్య జనాన్ని దెబ్బతీస్తుందో ఉదాహరణే ఆంధ్రప్రదేశ్ అని సీఎం అన్నారు. 130 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఒక్క తప్పిదం వల్ల 2% ఓట్లకు పడిపోయిందన్నారు. ప్రజల్లో నెలకొన్న భావోద్వేగాలే దానికి కారణమని చెప్పారు. హోదా ఇవ్వకపోవడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ‘ప్రత్యేక హోదా అనేది పార్లమెంట్‌లో ఏపీకి ప్రధాని ఇచ్చిన వాగ్దానం. ఆ హామీ ఇచ్చినప్పుడు ఆర్థిక సంఘం కొత్త చైర్మన్ ఎన్‌కే సింగ్ సభలో సభ్యునిగా అక్కడే ఉన్నారు. నాలుగేళ్లయినా హోదా హామీని కేంద్రం నెరవేర్చలేదు. అదిప్పుడు ప్రజలలో పెద్ద సెంటిమెంట్‌గా మారింది’ అని ముఖ్యమంత్రి వివరించారు. ఏడాది ఆర్థికలోటు భర్తీ, రాజధాని నిర్మాణానికి సాయం, దుగరాజపట్నం పోర్ట్, కడప స్టీల్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ క్రూడాయిల్ రిఫైనరి, విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులు, రాజధానికి రోడ్, రైల్ కనెక్టివిటీ తదితర చట్టంలోని 18 అంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విశదీకరించారు.

**రాజధానికి రూ.37,437 కోట్లు ఇవ్వండి..**

అమరావతిలో ప్రభుత్వ కార్యాలయాలు, సామాజిక మౌలిక సదుపాయాలు, ఇతర ముఖ్య సదుపాయల ఏర్పాటుకు రూ.1,09,023 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేశారని, అందులో ప్రధాన ప్రాంత అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.39,937 కోట్లు అవసరం కాగా, కేంద్ర ప్రభుత్వం అందులో రూ.2,500 కోట్లు ఇస్తామని చెప్పి, 2014-16 కాలానికి రూ.1500 కోట్లు మాత్రమే అందించిందని తెలిపారు. నీతి ఆయోగ్ సూచించినప్పటికీ రూ.1000 కోట్లు విడుదల చేయలేదని విచారం వెలిబుచ్చారు. రాజధాని మౌలిక అవసరాలకు 15వ ఆర్థిక సంఘం రూ.37,437 కోట్లు కేటాయిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో వెనుకబడిన 7 జిల్లాలలో వాతావరణ ప్రతికూల పరిస్థితులు ఆయా ప్రాంతాలను ఆర్థికంగా కృంగదీస్తున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. బుందేల్‌ఖండ్ తరహా ఆర్థిక సహాయం కింద తలసరి రూ.4,115 చొప్పున వెనుకబడిన జిల్లాలకు రూ.24,350 కోట్లు కేటాయించాల్సి ఉండగా, కేంద్రం రూ.2,100 కోట్లు మాత్రమే ఇవ్వడానికి అంగీకరించి అందులో ఇప్పటి వరకు రూ.1.050 కోట్లు మాత్రమే అందించిందని సీఎం వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మరో రూ.350 కోట్లు ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి తీసుకున్నదని గుర్తుచేశారు. 15వ ఆర్థిక సంఘం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉద్దేశించిన గ్రాంటులో రాష్ట్రానికి రూ.22,250 కోట్లు సిఫారసు చేస్తుందని ఆశిస్తున్నామన్నారు. అభివృద్ధి చెందే రాష్ట్రాలకు చేయూత అందించాల్సిన బాధ్యత కేంద్రంపైన, ఆర్థికసంఘంపైన ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌కు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అడుగుతున్నారని, తీవ్ర ఆర్థికలోటులో ఉన్న రాష్ట్రం ఏ విధంగా దీన్ని భరించగలదని ప్రశ్నించారు. ఏపీలో విశాఖ, విజయవాడ మెట్రోలకు మోకాలడ్డుతున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. అంతిమంగా మీ నుంచి సానుకూలమైన ఫలితాలు కోరుతున్నామని చెప్పారు. 15వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మరో సవివర నివేదికపై ఆర్థికశాఖ ఉన్నతాధికారి పీయూష్ కుమార్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు విభజన దరిమిలా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

| Press Information Bureau<br>Govt. of India, Vijayawada | |
|---|---|
| Name of the News Paper | Vishalaandhra |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission’s visit to Andhra Pradesh on 11-Oct-18 |

# సంబంధం లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారని, దానిపై స్పష్టత ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలు కోరాయని అన్నారు. ఈ అంశాన్ని ఎంతవరకు పరిశీలించే అవకాశం తమకుందో తెలుసుకోవాల్సి ఉందన్నారు. నవ్యాంధ్ర రాజధానికి, పోలవరానికి నిధులు ఇవ్వాల్సి ఉందని, 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా 1971 జనాభా లెక్కల ఆధారంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వం కోరినట్లు తెలిపారు. నిధులు కేటాయించాలని కోరారన్నారు. ఆస్తులు- అప్పుల పంపిణీలో ముఖ్యమంత్రి చంద్రబాబు లోపాలు ఎత్తి చూపారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని రాజధాని అమరావతిలో నిర్మితమవుతుందని, పాలనలో ఏపీ ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సరికొత్త విజయాలు సాధిస్తోందని కొనియాడారు. దేశ స్థూల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ పోషిస్తున్న పాత్రను ఆర్థిక సంఘం గుర్తించిందని అన్నారు. వాజ్‌పేయి పాలన సమయంలో కొన్ని రాష్ట్రాలకు అమలు చేసిన ప్రత్యేక హోదా వంటి సూచనలు నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సిఫార్సుల ఆధారంగా జరిగినవేనని పేర్కొన్నారు. అటువంటి విషయాల్లో ఆర్థిక సంఘం ప్రమేయం ఏమీలేదని, 15వ ఆర్థిక సంఘం కుడా చేయగలిగింది ఏమీ లేదని అన్నారు.

కేంద్రం ఆర్థిక సంఘంతో ముడిపెట్టి ఎందుకు చెబుతుందో తమకు తెలియదని వ్యాఖ్యానించారు. దేశ ప్రజలందరి సంక్షేమం దృష్టిలో ఉంచుకొని సిఫార్సులు చేస్తామని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపులో లోపాలను గుర్తించామన్నారు. ఈ ఏడాది చివరకి అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తామని వెల్లడించారు. పలు రాజకీయ పార్టీలు తమ తమ అభిప్రాయాలను తెలియచేశాయని వివరించారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొంటామని వెల్లడించారు.

| **Press Information Bureau<br>Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | Prajasakthi |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission's visit to Andhra Pradesh on 11-Oct-18 |

# 'హోదా' చుట్టూనే..

ప్రకటించి ఆదుకోమన్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు

అవసరం లేదు : బిజెపి

గైర్హాజరైన కాంగ్రెస్

మా పరిధి కాదన్న ఆర్థిక సంఘం



15వ ఆర్థిక సంఘం సమావేశంలో ప్రతిపక్ష పార్టీల నేతలు

పదిహేనవ ఆర్థిక సంఘం గురువారం నాడు నిర్వహించిన వివిధ సమావేశాల్లో ప్రత్యేకహోదా అంశమే కీలకంగా మారింది. ప్రభుత్వంతో పాటు, ప్రతిపక్షాలు రాష్ట్రానికి తక్షణమే ప్రత్యేకహోదా ప్రకటించాలని డిమాండ్ చేశాయి. 'హోదా ఆంధ్రప్రదేశ్ హక్కు' అని స్పష్టం చేశాయి. తొలుత ఆర్థికసంఘం సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో సమావేశ మైనారు. ఈ భేటీలో రాష్ట్రం ఎదుర్కుంటున్న ఆర్థిక కష్టాలను బాబు సుదీర్ఘంగా వివరించారు. 21వ శతాబ్దపు రాజకీయ బాధిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివర్ణించిన ఆయన ప్రత్యేకహోదాను ప్రకటించాలని కోరారు. అనంతరం రాజకీయపార్టీలతో నిర్వహించిన సమావేశంలోనూ ఈ అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. పార్లమెంటులో హామీ ఇచ్చిన హోదాను రాష్ట్రానికి ఇవ్వాలని వైసిపి కోరింది. హోదా ప్రకటించడంతో పాటు, వెనుకబడిన ప్రాంతాలను ఆదుకోవాలని, కపప ఉక్కుఫ్యాక్టరీ, విశాఖ రైల్వేజన్‌లను తక్షణమే మంజూరు చేయాలని సిపిఎం, సిపిఐలు డిమాండ్ చేశాయి. ఊరందరిదీ ఒక దారైతే ఉలిపికట్టెది మరో దారన్నట్టు బిజెపి రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరం లేదని అది ముగిసిపోయిన అంకమని ఆ పార్టీ ప్రతినిధులు ఆర్థిక సంఘానికి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశానికి గైర్హాజరైంది. చివరగా జరిగిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించిన ఆర్థికసంఘం అధ్యక్షుడు ఎన్‌కె సింగ్ ప్రత్యేకహోదా అంశం తమ పరిధిలోకి రాదని చెప్పారు. 'కేంద్ర ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు హోదా ఇవ్వడం లేదని ఎందుకు చెప్పిందో మాకు తెలియదు.. హోదా ఇవ్వడం, ఇవ్వకపోవడం అనేది మా పరిధి కాదు' అని ఆయన వివరించారు.

మరిన్ని వార్తలు ...2లో

Special Status took the centre stage during the visit of 15th Finance Commission
Andhra Pradesh government and other opposition parties emphsise on Special Status
SCS is not necessary : BJP
Congress abstains from the meeting
SCS is not in our limits : 15th FC

**Press Information Bureau**
**Govt. of India, Vijayawada**

| | |
|---|---|
| Name of the News Paper | Prajasakthi |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission's visit to Andhra Pradesh on 11-Oct-18 |

# ఆర్థికంగా తొక్కేస్తున్నారు

## 15వ ఆర్థికసంఘంతో చంద్రబాబు




15వ ఆర్థిక సంఘం ఛైర్మన్ ఎన్‌కె సింగ్‌కు ప్రతిపాదనలు అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి**

"రాష్ట్రాన్ని ఆర్థికంగా తొక్కేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సొంత పార్టీ పాలిత రాష్ట్రాలకు లక్షల కోట్లు ఇస్తున్నకేంద్రం, విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా ఆంధ్రప్రదేశ్‌కు అమలు చేయడం లేదు. రాజకీయ కక్ష సాధింపుగానే కేంద్ర వైఖరి ఉంది. మాది 21వ శతాబ్దపు రాజకీయ బాధిత రాష్ట్రం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15వ ఆర్థికసంఘంతో అన్నారు. సచివాలయంలో గురువారం ఉదయం ఆయన ఆర్థిక సంఘ ప్రతినిధులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిస్థితులను ఆయన సుదీర్ఘంగా వివరించారు. ఎప్పుడో ఆర్థర్ కాటన్ నిర్మించిన ధవళేశ్వరం తప్ప గోదావరి నీళ్లను నిల్వ చేసుకునే మరో పథకం లేకుండా పోయిందన్నారు. ఈ తరుణంలో నిర్మిస్తున్న పోలవరానికి కూడా కేంద్రం అనేక అడ్డంకులు సృష్టించిదని చెప్పారు. తలసరి ఆదాయంలో అభివృద్ధి చెందిన అనేక రాష్ట్రాల కన్నా ఎపి వెనుకబడి ఉందని, పట్టణీకరణ లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు.. ప్రత్యేక హెూదా హామీని కూడా కేంద్రం విస్మరించిందని, ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రాలకు మాత్రం హెూదా కొనసాగిస్తోందని గుర్తు చేశారు. కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ నిర్మాణానికి వయబిలిటీ గ్యాప్ ఫండ్‌ను కేంద్రం అడుగుతోందని, ఆర్థిక లోటుతో ఉన్న రాష్ట్రానికి విజిఎఫ్ భరించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విశాఖ, అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్టులనూ కేంద్రం విస్మరిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల మెట్రో ప్రాజెక్టులకు ఇచ్చిన నిధులను వివరించారు. అమరావతి రాజధానికి కేవలం 2500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చేదే నామమాత్రం కాగా, ఆమొత్తాన్ని కూడా గత ఎడాది వెనక్కు తీసుకున్నారని చెప్పారు. బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి అని చెప్పిన కేంద్రం ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. అందుకే ఏడు జిల్లాలకు 22,500 కోట్లు ఇవ్వాలని ఆర్థిక సంఘాన్ని కోరారు. సుస్థిర పెట్టుబడులు, ఆదాయం ఉంటే తప్ప ఇతర రాష్ట్రాలతో పోటీపడడం సాధ్యం కాదని చెప్పారు. . పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి, పెట్రోల్ ధరల పెంపు, రూపాయి విలువ పతనం వంటి అంశాలు కూడా రాష్ట్ర ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయన్నారు. అనంతరం మాట్లాడిన ఆర్థికసంఘ అధ్యక్షుడు ఎన్‌కె సింగ్ తమ పరిధిలో ఉన్న అంశాలనే తాము పరిశీలిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్థికసంఘ సభ్యులు సభ్యులు అశోక్ లహరి, అనూప్‌సింగణ, శక్తికాంత్‌దాస్, రమేష్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రం కోరికలు ఇవే

- ప్రత్యేక హెూదా రాష్ట్రంగా ప్రకటించాలంటూ సిఫార్సు చేయాలి
- ఇతర రాష్ట్రాల స్థాయికి చేరేలా సాయం అందించాలి
- రాజధానిలో నిర్మాణాలకు 37,437 కోట్లు ఇవ్వాలి
- వెనుకబడిన జిల్లాలకు 22,250 కోట్లు కావాలి
- ఓడరేవులకు రోడ్ల అనుసంధానానికి 10,00 కోట్లు
- వంట నష్టం ఉపశమన కేటాయింపుల్లో మార్పులు చేయాలి
- వంట నష్టంలో పెట్టుబడి గణాంకాలను వరిగణనలోకి తీసుకోవాలి
- ఆర్థిక బాధిత రాష్ట్రాలకోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పరచాలి.

## ఆర్థిక సంఘాల సిఫార్సులు 1971 జనాభా ప్రకారమే ఉండాలి : యనమల

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**



ఆర్థిక సంఘాల సిఫార్సులు 1971 జనాభా ప్రాతిపదిక ప్రకారమే ఉండాలని, 2011ని ప్రామాణికంగా తీసుకుంటే ఎపి లాంటి రాష్ట్రాలు నష్టపోతాయని ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. వెలగపూడిలోని సెక్రటరియేట్‌లో గురువారం 15వ ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి, విభజన సమయంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఆర్థిక సంఘం సభ్యులకు యనమల వివరించారు. కేంద్ర రాష్ట్రాల మధ్య నిధులకు సంబంధించి 15 ఆర్థిక సంఘం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఆర్థిక లోటుతో ఉన్న ఏపీ ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి చెందే వరకూ కేంద్రం తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.

## పరిధికి లోబడే సిఫార్సులు

### ఆర్థికసంఘ ఛైర్మన్ ఎన్‌కె సింగ్

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

'రాష్ట్ర విభజన సమయంలో నేను ఆంధ్రప్రదేశ్‌కు మద్దతుగా రాజ్యసభలో మాట్లాడా... ఇప్పుడు మాత్రం ఆర్థికసంఘ పరిధికి లోబడే సిఫార్సులు చేయాలి. అదే చేస్తాం' అని 15వ ఆర్థికసంఘ ఛైర్మన్ ఎన్.కె సింగ్ అన్నారు. గురువారం సాయంత్రం విలేకరులతో మాట్లాడిన ఆయన ప్రత్యేక హోదా ఆర్థిక సంఘానికి సంబంధించిన విషయం కాదని చెప్పారు. . 14 ఆర్థిక సంఘం సిపార్సుల కారణంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేకపోతున్నామని కేంద్రం ఎందుకు వ్యాఖ్యానించిందో తనకు తెలియదని, కేంద్రం వ్యాఖ్యలపై తానేమీ మాట్లాడనని విలేకరులడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రత్యేక హోదా నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎన్‌డిసి) పరిధిలో ఉంటుందన్నారు. రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వుల అనుసరించి రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి విశ్లేషించడమే ఆర్థిక సంఘం పని అని చెప్పారు. ముఖ్యమంత్రితో పాటు వివిధ రాజకీయ పార్టీలు రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలను తమ దృష్టికి తీసుకు వచ్చాయని, అన్నిటిని సానుకూల ధృక్పథంతో పరిశీలిస్తామని చెప్పారు. . దేశ వ్యాప్త పర్యటనలో భాగంగా ఇప్పటి వరకూ 12 రాష్ట్రాల్లో పర్యటించామని, మిగిలిన రాష్ట్రాల్లో డిసెంబరు నాటికి పర్యటిస్తామన్నారు. జనాభా లెక్కల విషయంలో రాష్ట్రపతి నోటిఫికేషన్‌కు అనుగుణంగా పని చేస్తామన్నారు.

# హోదా.. నిధులు

## బిజెపియేతర ప్రతిపక్ష పార్టీల విజ్ఞప్తి

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించడంతో పాటు, విభజన హామీలను అమలు చేయాలని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని బిజెపి యేతర ప్రతిపక్ష పార్టీలు 15వ ఆర్థికసంఘాన్ని కోరాయి. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆర్థికసంఘం రాజకీయ పార్టీలతో గురువారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఈసమావేశానికి వైసిపి తరుపున ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, డి.ఎన్.కృష్ణ,సిపిఎం తరుపున పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఐ తరుపున పి.జె.చంద్రశేఖర్, ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, బిజెపి తరుపున సుధీష్ రాంబోట్ల, డి.ఎ.ఆర్.సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన వైసిపి నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విభజన అనంతరం నష్టపోయిన రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరినట్లు చెప్పారు. ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవాలని, పార్లమెంటులో హామీ ఇచ్చిన ప్రత్యేక హోదాను వెంటనే అమల్లోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం సరైంది కాదని, దీనివల్ల స్థానిక సంస్థలు ఆర్థికంగా నష్టపోతాయని, ఈ అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పినట్లు తెలిపారు.

విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయాలని, దానికి అనుగుణంగా కేటాయింపులు చేయాలని కమిషన్‌ను కోరినట్లు తెలిపారు. రాజధాని ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఆర్థిక సంఘం సభ్యులకు వినతిపత్రం సమర్పించారు. ప్రవణాళిక సంఘం ఉపాధ్యక్షులు కుటుంబరావు, విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ కూడా ఆర్థికసంఘాన్ని కలిశారు.

## హోదా.. విభజన హామీలు అమలు : సిపిఎం, సిపిఐ

విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పూర్తిగా నష్టపోయిందని, దీన్నుండి బయటపడాలంటే ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు పరిశ్రమలు, రైల్వేజోన్ వంటివి ఏర్పాటు చేయాలని సిపిఎం, సిపిఐ ఆర్థికసంఘాన్ని కోరాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఇతర ప్రాంతాలతో సమానంగా ముందుకు తీసుకొచ్చే విధంగా చూడాలని కోరారు. విభజన సమయంలో కేంద్రం రాష్ట్రాన్ని ఆదుకునేందుకు హామీలిచ్చిందని, వాటిని అమల చేయాలని కోరారు. జిఎస్‌టి వచ్చిన తరువాత వ్యాపార, పరిశ్రమలు దెబ్బతిన్నాయని, వాటిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా చిన్న పరిశ్రమలను ఆదుకునేందుకు ఆర్థిక సంఘం కేటాయింపులు చేయాలన్నారు. దక్షిణ భారతదేశంలో దళితులు, గిరిజనులు ఎక్కువగా ఉన్నారని, వారిని ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటమే ప్రత్యేక లక్ష్యంగా ఆర్థిక సంఘం కేటాయింపులు ఉండాలని కోరారు. రైతులు,కౌలు రైతులను ఆదుకునేందుకు వీలుగా ప్రత్యేక కేటాయింపులు చేయాలని కోరారు. అలాగే కోస్తా ప్రాంతంలో కరువు పరిస్థితులు ఎర్పడుతున్నాయని, తుఫానుల బాధ ఎక్కువగా ఉందని ఆ కోణంలోనూ ఆలోచించాలని కోరారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చిన రూ.350 కోట్లను వెనక్కు తీసుకున్నారని కమిషన్‌కు గుర్తు చేశారు. ఆరోగ్య పరిస్థితులు దిగజారిపోతున్నాయని, అటవీ ప్రాంత విస్తరణకు సంబంధించి ఉన్న రాయితీలను కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా 14వ ఆర్థిక సంఘంలో ఇవ్వాల్సిన నిధులు ఇవ్వాలని, పోలవరం బకాయిలు చెల్లించాలని, రాజధాని ప్రాంత నిర్మాణానికి అవరమైన ఆర్థికసాయం అందించాలని కోరారు. సిపిఐ ప్రతినిధులు చంద్రశేఖర్, నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత జనాభాను ప్రాతిపదికగా తీసుకుంటే రాష్ట్రం నష్టపోతుందని, 1971 నాటి జనాభా పద్ధతినే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థలను బలోపేతం చేసేలా కేటాయింపులు ఉండాలన్నారు.

## ప్రత్యేక హోదా అవసరం లేదు : బిజెపి

రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరం లేదని, నిధులు కేటాయిం చాలని బిజెపి నాయకులు సుధీష్ రాంబోట్ల, సుబ్రహ్మణ్యం ఆర్థిక సంఘం సభ్యులకు విన్నవించారు. రాష్ట్రంలో నిధులు దుబారా ఖర్చులు చేస్తున్నారని, అటువంటి వాటికి తగ్గించేలా చూడాలని కోరారు. ప్రత్యేక హోదా అంశం ముగిసిపో యిన అంకమని తెలిపారు. కోస్తా ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులను సామాజిక అవసరాలకు కాకుండా, పార్టీ ప్రయోజనాలకు లబ్ధికలిగే పనులకు నిధులు కేటాయిస్తోందని తెలిపారు. దీనిపై విచారించాలని కోరారు.

Economically the State is being suppressed, AP CM to 15th Finance Commission
Recommendations of the Finance Commission should be based on 1971 Census figures: Yanamala
Recommendations would be within the limits of the Finance Commission: NK Singh
Special Status and Backward Area development funds should be provided: Non-BJP Parties and Left Parties
SCS is not necessary: BJP

| **Press Information Bureau**<br>**Govt. of India, Vijayawada** | |
|---|---|
| Name of the News Paper | Andhra Patrika |
| Language | Telugu |
| Date | 12-Oct-18 |
| Subject | Press Clippings of 15th Finance Commission’s visit to Andhra Pradesh on 11-Oct-18 |



# ప్రత్యేక హోదాను తప్పించేందుకే..

# 14వ ఆర్థిక సంఘం సాకు

- ఇబ్బందులు మీ మాటల్లోనే తెలుస్తున్నాయి
- రాజకీయ పక్షాలతో 15వ ఆర్థిక సంఘం ఛైర్మన్ ఎన్.కె.సింగ్
- విభజన చట్టాల అమలుకు గతంలో ప్రత్యేకమైన వ్యవస్థ
- హోదా అంశం 15వ ఆర్థిక సంఘం పరిధిలోకి రాదు

అమరావతి: 15వ ఆర్థిక సంఘం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సమావేశమైంది. ఈ సందర్భంగా ఆర్థిక సంఘం ఛైర్మన్ ఎన్కే సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో రాష్ట్రాలు విడిపోయినప్పుడు విభజన చట్టాల అమలుకు ఒక ప్రత్యేకమైన వ్యవస్థ ఉండేదని... ఇప్పుడు అలాంటి వ్యవస్థ లేదని చెప్పారు. వీటికి సంబంధించి అప్పట్లో ప్లానింగ్ కమిషన్ ఛైర్మన్ బాధ్యత తీసుకునేవారని తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదాను ఇవ్వకుండా తప్పించేందుకు 14వ ఆర్థిక సంఘాన్ని సాకుగా చూపారని అన్నారు. ఏపీ పునర్విభజన చట్టం అమలుకు పర్యవేక్షణ వ్యవస్థ లేదని చెప్పారు. ప్రత్యేక హోదా అంశం 15వ ఆర్థిక సంఘం పరిధిలోకి రాదని తెలిపారు. రెవెన్యూ లోటు భర్తీపై ఏపీ ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పారు. ఏపీ విభజన బిల్లు పార్లమెంటులో పాస్ అయినప్పుడు తాను కూడా రాజ్యసభలో ఉన్నానని తెలిపారు.

“ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంత ఇబ్బందుల్లో ఉందో మీ మాటల్లోనే తెలుస్తోంది. ఏపీకి ప్రత్యేక హోదా అంశం మా పరిధిలో లేనిది’ అని 15వ ఆర్థిక సంఘం ఛైర్మన్ నందకిశోర్ సింగ్ అన్నారు. తమ పరిధిలో లేని అంశాలపై తామేమీ చేయలేమని, రాజ్యాంగానికి లోబడి చేయగలిగినంత చేస్తానని స్పష్టం చేశారు. ఏపీ అవసరాలు, నిధుల కేటాయింపుపై సచివాలయంలోని అయిదో బ్లాక్ లో రాష్ట్రంలోని వివిధ పార్టీల నాయకుల నుంచి సలహాలు, సూచనలను 15వ ఆర్థిక సంఘం గురువారం స్వీకరించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, వైఎస్ఆర్ సిపి, బీజేపీ, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. ఒక్కొక్క పార్టీ నుంచి అభిప్రాయాలను 15వ ఆర్థిక సంఘం ఛైర్మన్ ఎన్.కె.సింగ్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నేత సుదీశ్ రాంబొట్ల మాట్లాడుతూ.. ఏపీకి

14th Finance Commission has been cited just to evade SCS to Andhra Pradesh
Can understand the problems being faced the people of the State: 15th FC Chairman N.K. Singh
There used to be a special entity, eralier for implementing Reorganisation Act
Special Status does not come under the purview of 15th FC